ప్రతి అక్షరం - ప్రజల కోసం
ప్రజాజ్యోతి
తెలుగు దినపత్రిక
జర్నలిస్టులు కావలెను
మీకు "రాసే దమ్ముందా...? అయితే రండి...
ఎవరికి కోమ్ముకాయకుండా నిజాన్ని నిర్భయంగా వార్తలు రాసే దమ్ముందా..? అయితే రండీ కలిసి పనిచేద్దాం.16 ఏళ్లుగా నిరంతరంగా ప్రజల గొంతుకై నడుస్తున్న "ప్రజాజ్యోతి" దిన ప్రతిక కుటుంబంలో పనిచేద్దాం ఎలాంటి టార్గెట్లు, ఒత్తిడి లేకుండా స్వేచ్ఛగా జర్నలిస్టుగా వెలుగొందుదాం.
- డిజిటల్ మిడియాలో ఎప్పటికప్పడు వార్తలను ప్రజల ముందు ఉంచుతుదాం.
- నిజామాబాద్ ఉమ్మడి జిల్లా ప్రత్యేకం 12 పేజీలతో మీ ముందుకు వస్తుంది.
నిజామాబాద్, కామారెడ్డి ఉమ్మడి జిల్లాలోని అన్ని డివిజన్ స్థాయి, నిజామాబాద్ అర్బన్, నిజామాబాద్ రూరల్, బోధన్, ఆర్మూర్, బాన్సువాడ, జుక్కల్, ఎల్లారెడ్డి నియోజకవర్గ (ఆర్.సి) స్థాయి రిపోర్టర్లు కావలెను.
నిజామాబాద్ సిటీ, నిజామాబాద్ కలెక్టరేట్, నిజామాబాద్ క్రైం, నిజామాబాద్ రూరల్, మోపాల్, ఇందల్‌వాయి, జక్రాన్‌పల్లి, వేల్పూర్, కమ్మర్‌పల్లి, ఏర్గట్ల, ముప్కాల్, మెండోరా, ఆర్మూర్ టౌన్, ఆర్మూర్ రూరల్, నవీపేట్, బోధన్ టౌన్, బోధన్ రూరల్, సాలూరా, వర్ని, పోతంగల్, మోస్రా, చందూర్ మండలాల్లో పనిచేయుటకు రిపోర్టర్లు కావలెను. వారి వారి అర్హతుల,అవగాహనను బట్టి గౌరవ వేతనం ఇవ్వబడును.
www.prajajyothinews.com www.epaperprajajyothinews.com
సంప్రదించవలసిన నెంబర్లు : ఎడ్ల సంజీవ్ బ్యూరో ఇంచార్జ్
నిజామాబాద్ ఉమ్మడి జిల్లా. సెల్: 9059330305



తెలుగు దిన పత్రిక
ప్రజా జ్యోతి
ప్రతి అక్షరం ప్రజల పక్షం
నిజామాబాద్
శుక్రవారం 29 మార్చి 2024
పేజీలు 8

## జిల్లా గ్రీవెన్స్ కమిటీ ఏర్పాటు

### అదనపు కలెక్టర్ వెల్లడి



**నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి మార్చ్ 28:** పార్లమెంట్ ఎన్నికల-2024 నియమావళి అమలులోకి వచ్చిన సందర్భంగా జిల్లాలోని వివిధ ప్రాంతాలలో పోలీస్, SST, FS టీమ్స్ తనిఖీలు నిర్వహిస్తున్నాయని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు తెలిపారు. ఇట్టి తనిఖీలలో రూ. 50,000/- కంటే ఎక్కువ నగదు కానీ, బంగారం, వెండి కానీ ఉండి సరైన ఆధారాలు చూపకుంటే, తనిఖీ అధికారులు అట్టి డబ్బులను/ వస్తువులను జప్తు చేయడం జరుగుతుందని అన్నారు. తనిఖీల్లో జప్తు చేసిన నగదు / బంగారం/ వెండి వస్తువులు రూ.10 లక్షలకు లోబడి ఉండి, తగిన ఆధారాలు చూపిన పక్షంలో వాటిని విడుదల చేయడానికి జిల్లా స్థాయిలో డిస్ట్రిక్ గ్రీవెన్స్ కమిటీ (డీ.జీ.సీ)ని ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ కమిటీకి అదనపు కలెక్టరు(రెవెన్యూ) చైర్మన్ గా వ్యవహరిస్తారని, సహకార శాఖ డిప్యూటీ రిజిస్ట్రార్, జిల్లా కోశాధికారి జిల్లా గ్రీవెన్స్ కమిటీ పని చేస్తుందని

మిగతా2లో..



# వరి ధాన్యం కొనుగోళ్లు సజావుగా నిర్వహించాలి

### జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ చంద్రమోహన్

**కామారెడ్డి,మార్చ్ 28, (ప్రజా జ్యోతి) :** కామారెడ్డిజిల్లాలో వరి ధాన్యం కొనుగోళ్లు సజావుగా నిర్వహించాలని జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ చంద్రమోహన్ అధికారులను ఆదేశించారు. రబీ సీజన్ (2023-24) ధాన్యం కొనుగోళ్లపై జిల్లాలోని ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు, వివిధ శాఖల అధికారులతోజిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం లోని సమావేశం మందిరంలో అదనపు కలెక్టర్ చంద్రమోహన్ గురువారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ,లోక్ సభ ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిన నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తన నియమావళిని అనుసరిస్తూ కొనుగోలు కేంద్రాలను అధికారులు, ఆయా శాఖల బాధ్యులు మాత్రమే ప్రారంభించాలని స్పష్టం చేశారు. ఎక్కడ ప్రజాప్రతినిధులను ఆహ్వానించరాదని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో తప్పనిసరిగా టెంట్లు, తాగు నీరు, విద్యుత్ వసతి కల్పించాలని, టార్పాలిన్లు, ప్యాడీ క్లీనర్లు, తూకం వేసే యంత్రాలు అందుబాటులో ఉంచుకోవాలని ఆదేశించారు. ధాన్యం తూకంలో పారదర్శకంగా ఉండాలని, నిర్దేశించిన విధంగా కొనుగోళ్లు చేయాలని సూచించారు. నిర్దేశించిన బరువుకంటే ఎక్కువ ఎట్టి పరిస్థితుల్లోనూ చేయవద్దని ఆయన స్పష్టం చేశారు.

#### మద్దతు ధరకే విక్రయించాలి

రైతులు తాము కష్టపడి పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసే కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని అదనపు కలెక్టర్ చంద్రమోహన్ పిలుపు నిచ్చారు. రైతులు తమ ధాన్యాన్ని తాలు, తప్ప లేకుండా, తేమ శాతం 17 ఉండేలా చూసుకుని,నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూకేంద్రాలకు తరలించాలని సూచించారు. ప్రభుత్వం గ్రేడ్ ఏ రకం ధాన్యానికి క్వింటాలుకు రూ.2203, గ్రేడ్ బీ రకానికి రూ.2183 నిర్ణయించినందని వెల్లడించారు. నిబంధనల మేరకు రైతులు తమ ధాన్యాన్ని శుభ్రంగా తీసుకువచ్చి, మద్దతు ధర పొందాలని సూచించారు.

#### ఏప్రిల్ 1 నుంచి ప్రారంభం

రబీ సీజన్ కోతలు మొదలైన దృష్ట్యా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలోని అన్ని మండలాల్లో

మిగతా2లో..

## పార్టీ కార్యకర్తలే పార్టీకి పట్టుకొమ్మలు

### పార్లమెంట్ సభ్యులు బీబీ పాటిల్...



**రుద్రూర్, మార్చ్ 28 (ప్రజా జ్యోతి) :** పార్టీ కార్యకర్తలే పార్టీకి పట్టుకొమ్మలాంటివారని పార్లమెంట్ సభ్యులు బీబీ పాటిల్ అన్నారు. గురువారం రుద్రూర్ మండల కేంద్రంలోని జహీరాబాద్ పార్లమెంట్ పరిధిలోని బాన్సువాడ నియోజకవర్గంలో కోటగిరి, పోతంగల్, రుద్రూర్ మండలాల భారతీయ జనతా పార్టీ (BJP) క్రియాశీల కార్యకర్తల సమావేశంలో పార్లమెంట్ సభ్యులు బిబి పాటిల్, కామారెడ్డి ఎమ్మెల్యే కాట్రేపల్లి వెంకటరమణారెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఎండల లక్ష్మీనారాయణ, జిల్లా అధ్యక్షులు అరుణతార పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాబోయే ఎన్నికల్లో పార్టీ కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలనీ అన్నారు. పార్టీ కార్యకర్తలే

మిగతా2లో..

## కంటోన్మెంట్ ఎమ్మెల్యే టికెట్ డాక్టర్ పిడమర్తి రవికే కేటాయించాలి



**నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి మార్చ్ 28:** మాదిగ జేఏసీ జిల్లా నాయకులు బరికుంట శ్రీనివాస్ మాదిగ.. మాదిగ ఉద్యోగుల సంఘం మాజీ జిల్లా అధ్యక్షులు తెడ్డు గంగారాం మాదిగ తెలంగాణ రాష్ట్రంలో 12 శాతం జనాభా గల మాదిగలకు కంటోన్మెంట్ ఎమ్మెల్యే టికెట్ డాక్టర్ పిడమర్తి రవి గారికి కేటాయించి మాదిగలకు రాజకీయ న్యాయం చేయాలని మాదిగ JAC జిల్లా నాయకులు బరికుంట శ్రీనివాస్ మాదిగ. మాదిగ ఉద్యోగుల సంఘం మాజీ జిల్లా అధ్యక్షులు తెడ్డు గంగారం

మిగతా3లో..

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన అదనపు కలెక్టర్

**నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి మార్చ్ 28:** నాణ్యతా ప్రమాణాలకు లోబడి ఉన్న ధాన్యానికి ఎలాంటి తరుగు, కోతలు లేకుండా రైతుకు పూర్తి స్థాయిలో మద్దతు ధర దక్కేలా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ అధికారులను ఆదేశించారు. ఎడపల్లి మండల కేంద్రంలో ఐ.కే. పీ ఆధ్వర్యంలో నెలకొల్పిన కొనుగోలు కేంద్రాన్ని గురువారం ఆయన ప్రారంభించారు. కొనుగోలు కేంద్రం వద్ద అందుబాటులో ఉన్న సౌకర్యాలను పరిశీలించి అధికారులకు సూచనలు చేశారు. గన్నీ బ్యాగులు, తేమ కొలిచే యంత్రాలు, వేయింగ్ మెషీన్లు సరిపడా అందుబాటులో ఉండేలా చూసుకోవాలన్నారు. అధిక సంఖ్యలో హమాలీలను నియమించి, వెంటదివెంట ధాన్యం లోడింగ్, అన్ లోడింగ్ ప్రక్రియ జరిగేలా పక్కా



ప్రణాళికతో పర్యవేక్షణ జరపాలని అన్నారు. ఆరుగాలం శ్రమించి పంట సాగు చేసిన అన్నదాతలు ఎట్టి పరిస్థితుల్లోనూ నష్టపోకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రధానంగా ఎఫ్.ఏ.క్యూ ప్రమాణాలకు అనుగుణంగా ఉన్న ధాన్యానికి ఎలాంటి తరుగు లేకుండా రైతులు పూర్తి స్థాయిలో మద్దతు ధర పొందేలా చూడాలన్నారు. రైతులు కూడా బాగా ఆరబెట్టి శుభ్రపర్చిన ధాన్యాన్ని కేంద్రాలకు తేవాలని సూచించారు. దీనివల్ల ఎలాంటి తరుగు, కడ్తా లేకుండా పూర్తి మద్దతు ధర పొందవచ్చని అన్నారు. కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తీసుకువచ్చే రైతులకు అన్ని సదుపాయాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అదనపు కలెక్టర్ వెంట డీఆర్డీఓ సాయాగౌడ్, డీఎస్ఓ చంద్రప్రకాశ్, సివిల్ సప్లైస్ డీ.ఎం జగదీష్, జిల్లా సహకార శాఖ అధికారి సురేష్ కుమార్, స్థానిక అధికారులు, రైతులు ఉన్నారు.

# నేడు భీంగల్ లో రైతుల ధర్నా

భీంగల్ మార్చి 28 ప్రజాజ్యోతి

రైతులు పండించిన వరిధాన్యాముకు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఇస్తానన్న బోనస్ రూ.500 లను ధాన్యం ధరతో కలిపి కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం భీంగల్ బస్ స్టాండ్ లో బీయర్ఎస్ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని బీయర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు దోనుకంటి నర్సయ్య తెలిపారు. ఉదయం 10 గంటలకు నిర్వహించనున్న ఈ ధర్నా కార్యక్రమం లో మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి పాల్గొంటారని ఆయన వెల్లడించారు. ఇట్టి కార్యక్రమానికి రైతులు, పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## కాంగ్రెస్ లో చేరిన పల్లికొండ ఎంపిటిసి



భీంగల్ మార్చి 28 ప్రజాజ్యోతి

భీంగల్ మండలం పల్లికొండ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్, ఎంపీటీసీ ఏశాల కృష్ణ గురువారం బాల్కొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ప్రజారంజకమైన ప్రజాపాలనలో భాగస్వామ్యం కావడానికి, అభివృద్ధిలో భాగస్వామ్యం కావడానికి,పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కొరకు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు ఆయన తెలిపారు.కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బొదిరే స్వామి, పట్టణ అధ్యక్షుడు జై జై నర్సయ్య, కుంట రమేష్, పల్లె శేఖర్, కొరాడి రాజు,లింబాద్రి, మహిపాల్, రాజేష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# త్రాగునీటి సమస్యలను సత్వరమే పరిష్కరించాలి.

### అడిషనల్ కలెక్టర్ అంకిత్

భీంగల్ మార్చి 28 ప్రజాజ్యోతి

వేసవి కాలం దరిమిలా ఎక్కడ త్రాగునీటి సమస్య తేలెత్తకుండా తగిన చర్యలు చేపట్టి సత్వరమే సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని పంచాయతీ సెక్రెటరీలకు డిస్ట్రిక్ట్ అడిషనల్ కలెక్టర్ అంకిత్ ఉద్బోదించారు. గురువారం భీంగల్ మండలం రహత్ నగర్, తాళ్లపల్లి గ్రామాల్లో త్రాగునీటి సరఫరా పరిస్థితులను స్వయంగా పరిశీలించారు. ఓ యచ్ ఎస్ ఆర్ ట్యాంక్ ల నిర్వహణను గురించి అడిగి తెలుసుకొన్నారు. గ్రామాల్లో కలియ తిరిగి త్రాగునీటి సరఫరా పైప్ లైన్ ల లికేజీలు ఏమైనా ఉన్నాయా అని ఆరా తీసారు. పైప్ లైన్ లికేజీలు ఏమైనా ఉంటే వేను వెంటనే లికేజీలు క్లీయర్ చేయాలని ఆదేశించారు.జిల్లాలో ఎక్కడ కూడా త్రాగునీటి సమస్యలు తేలెత్తకుండా స్పెషల్ ఆఫీసర్లు, సెక్రెటరీలు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. అడిషనల్ కలెక్టర్ వెంట ఎంపీడీఓ సంతోష్ కుమార్, ఎంపీఓ గంగ మోహన్, స్పెషల్ ఆఫీసర్లు, సెక్రెటరీ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ నీ కలిసిన కాంగ్రెస్ నాయకులు

మాక్లూర్,ప్రజాజ్యోతి,మార్చి 28

మాక్లూర్ మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ని మర్యాద పూర్వకంగా కలవడం



జరిగింది.ఈ సందర్భంగా తమ గ్రామానికీ నిధులు మంజూరు చేయాలని కోరారు.ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ సానుకూలంగా స్పందించారని కాంగ్రెస్ నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ రామారావు,భారత్,విఠల్,నవీన్,తదితరులు పాల్గొన్నారు.

# కొత్తపల్లి సహకార సంఘాన్ని అభివృద్ధి చేశాను

### చైర్మన్ డాక్టర్ సునీల్ కుమార్ చౌదరి



కోటగిరి, మార్చి 28, ప్రజా జ్యోతి,

కోటగిరి మండలంలోని కొత్తపల్లి ప్రాథమిక వ్యవసాయ సంఘాన్ని అభివృద్ధి రంగంలోకి తీసుకువెళ్లాలని గురువారం మహాజన పాలకవర్గ సమావేశంలో ఆయన అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంఘం పరిధిలో గ్రామాలు కొత్తపల్లి, దేవుని గుట్ట తండా, అడ్కస్ పల్లి, బస్వాపూర్, లింగాపూర్, రాంపూర్, సుద్దుల తండా, గ్రామ ప్రజలు సహకార సంఘ అభివృద్ధికి కృషి చేశారన్నారు సిద్దులం గ్రామంలో 2005 మెట్రిక్ టన్నుల గోదాం నిర్మాణానికి 21 లక్ష 25 వేల రూపాయలతో దత్తాత్రేయరావు కాంట్రాక్టర్కు అప్ప చెప్పడం జరిగింది అన్నారు కొత్తపల్లి రైస్ మిల్ ప్రహరీ గోడ నిర్మాణానికి లింగాపూర్ గ్రామంలో 250 మెట్టనుల గోదాం నిర్మాణానికి 21 లక్ష 25 వేల రూపాయల నిధులతో టెండర్లు వేయించి నిర్మాణాలు చేపడతామన్నారు బస్వాపూర్ గ్రామంలో గోదాం మరమ్మతులకు రెండు లక్షల 29 వేల రూపాయలు ఖర్చుతో తిరుమలాలు పూర్తయ్యాయని వాటిలో ఫెర్టిలైజర్ అమ్మకాల కొరకు వాడడం జరుగుతుందని సభాముఖంగా తెలియజేశారు సహకార సంఘం లో కంప్యూటర్ ఆపరేటర్ లేక లావాదేవులకు ఇబ్బందిగా అవుతుందని త్వరలోనే కంప్యూటర్ ఆపరేటర్ నియమిస్తామన్నారు సహకార సంఘంలో లోను తీసుకున్న రైతు సభ్యులకు లక్ష రూపాయలు ఉంటే రెండు లక్షల రూపాయల బీమా పెంచడంపై డి సి ఓ గారికి సంఘం ప్రజల తరపున కృతజ్ఞతలు తెలియజేశారు కొత్తపల్లి సహకార సంఘంలో నేను వచ్చినప్పుడు 22 లక్షల రూపాయలు మాత్రమే ఉన్నాయని ఈరోజు వరకు 2 కోట్ల 32 లక్షల రూపాయలు ఎఫ్డి రూపంలో వివిధ ఖాతాల ద్వారా నిల్వలు ఉన్నాయని ఆయన సభాముఖంగా తెలియజేశారు ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## యాద్గార్ పూర్ గ్రామంలో సైలని బాబా ఉర్సు ఉత్సవాలు



కోటగిరి, మార్చి 28, ప్రజాజ్యోతి.

కోటగిరి మండలంలోని యాద్గర్ పూర్ గ్రామంలో శైలని బాబా ఉత్సవాలను మైనార్టీ సోదరులు గ్రామ పెద్దలు గురువారం ఘనంగా నిర్వహించారు. శైలని బాబా ఉత్సవాలను బుల్దానా జిల్లా, పిప్పల్ గావ్ గ్రామంలో గుట్టపై శైలాని దర్గాని మైనార్టీ సోదరులు, గ్రామస్తులు దర్శించుకొని రాగానే గ్రామాలలో ఈ ఉత్సవాలకు నిర్వహిస్తామని వారు తెలిపారు . ఈ ఉత్సవాలకు ముఖ్య అతిథులుగా డిసిసి డెలిగేట్ కొట్టం మనోహర్, కొత్తపల్లి సహకార సంఘం అధ్యక్షులు డాక్టర్ వెనిగళ్ళ సునీల్ కుమార్ చౌదరి ,కోటగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు షాహీద్, హాజరై దర్గాలోని ప్రత్యేక పూజలు చేశారు. ఈ పండుగ ప్రాముఖ్యత గురించి వారు మాట్లాడుతూ... హోలీ పండగ మరుసటి రోజు నుండి శైలాని బాబా ఉర్సు ఉత్సవాలను గ్రామంలో బ్రాండ్ మేళలతో ఊరేగింపు వెళ్తూ ఒంటె పై గ్రామం లో ఊరేగింపుగా తిరుగుతూ నైవేద్యాన్ని దర్గా వద్దకు తీసుకెళ్లి దర్గాలోని ప్రత్యేక పూజలు చేసి భక్తులకు నైవేద్యాన్ని పంచిపెట్టటం జరుగుతుందని అన్నారు. గ్రామంలోని గ్రామ ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉంటారని వారు తెలిపారు. రైతులు పండించిన పంటలు అధికంగా పండుతూ రైతుల సుఖంగా ఉంటారని అన్నారు. వచ్చే సంవత్సరంలో ఈ ఉత్సవాలను మరింత గొప్పగా జరుపుకుంటా మని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మీర్జాపూర్ చిన్న సాయన్న ,గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దాదు, బర్ల మధు, ఆయూబ్, మున్వర్ ,మైతాఫ్ ,షరీఫ్, ఖాదర్ ,షాయద్ , భీముడు, మైనార్టీ సోదరులు, గ్రామస్తులు వివిధ గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోళ్లు సజావుగా నిర్వహించాలి

(మొదటిపేజీ తరువాయి..)

ఏప్రిల్ 1 వ తేదీ లోగా ఒక్కో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించనున్నట్లు అదనపు కలెక్టర్ తెలిపారు. వ్యవసాయ శాఖ అంచనాల ప్రకారం జిల్లా లో ఈ రబీ సీజన్లో దాదాపు 4.40 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు కేంద్రాలకు రానుందని వెల్లడించారు. ధాన్యాన్ని సేకరించేందుకు పీఏసీఎస్ ఆధ్వర్యంలో326 , ఐకేపీ ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో 22 ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలు ప్రారంభించనున్నట్లు వివరించారు. ఏప్రిల్ 15వ తేదీ వరకు అన్ని కేంద్రాలు ప్రారంభించనున్నట్లు తెలిపారు. అవసరం అయితే ఇంకా కేంద్రాలు ఎక్కువ ప్రారంభిస్తామని పేర్కొన్నారు. రైతులకు టోకెన్లు ఇవ్వాలని, దాని ప్రకారం కొనుగోళ్లు చేయాలని సూచించారు. ఈ సారి ఐరిస్ యంత్రాలు కూడా పంపిస్తామని, ధాన్యం కొనుగోలు చేసినప్పుడు రైతు ఐరిస్ కూడా తీసుకోవాలని సూచించారు. ఆయా కొనుగోలు కేంద్రాలకు కేటాయించిన రైస్ మిల్లులకు ధాన్యాన్ని తరలించాలని, రైతులకు ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఆయా శాఖల అధికారులు కొనుగోళ్ల నిత్యం పర్యవేక్షించాలని ఆదేశించారు.

**అందుబాటులో పరికరాలు కామారెడ్డి**

జిల్లాలో అవసరం మేరకు అన్ని పరికరాలు సిద్ధం చేసుకోవాలని అదనపు కలెక్టర్ వెల్లడించారు. టార్పాలిన్లు , తూకం వేసే యంత్రాలు , ప్యాడీ క్లీనర్లు , తేమ శాతం చూసే మెషిన్లు అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. జిల్లాలోని రైతులు వీటిని సద్వినియోగం చేసుకొని ప్రభుత్వ మద్దతు ధరకే ధాన్యాన్ని విక్రయించాలని అదనపు కలెక్టర్ సూచించారు. నాణ్యమైన ధాన్యాన్ని చివరి గింజ వరకు కొనుగోలు చేయాలని చెప్పారు. ఈ సమీక్షలో డీఎస్ఓ మల్లికార్జున బాబు, జిల్లా మేనేజర్ నిత్యానంద్, జిల్లా సహకార అధికారి శ్రీనివాసరావు, జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి , ఐకెపి డిపిఎం రమేష్ బాబు, జిల్లా రైస్ మిల్ అసోసియేషన్ అధ్యక్షుడు కంచర్ల లింగం, వ్యవసాయ అధికారులు, సహకార సంఘాల సీఈవోలు పాల్గొన్నారు.

# మరణంలోనూ సమాజహితం కోరిన మొవ్వ నాగేశ్వరరావు




నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి మార్చ్ 28:

జంపాల చంద్రశేఖర్ ప్రసాద్ మెమోరియల్ ట్రస్ట్ సభ్యులు, ఉపాధ్యాయ ఉద్యమ నాయకులు, పౌర హక్కుల సంఘం జిల్లా అధ్యక్షులు మొవ్వ నాగేశ్వరరావు పార్థివ దేహాన్ని కొత్తపల్లి గ్రామం నుండి సందర్శనార్థం నగరంలో కోట గల్లి లోని సిపిఐ (యం –యల్)న్యూడెమోక్రసీ కార్యాలయం నీలం రామచంద్రయ్య భవన్లో మధ్యాన్నం 12 గంటల నుండి 1 గంట వరకు ఉంచటం జరిగింది. అనంతరం ర్యాలీగా వెళ్లి ప్రభుత్వ మెడికల్ కళాశాలకు మృతదేహాన్ని అప్పగించడం జరిగింది. మొవ్వ నాగేశ్వరరావు గారికి కుటుంబసభ్యులు ,సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ , ఉపాధ్యాయ సంఘం , నాయకులు హనుమాన్లు శంకర్ వేణుగోపాల్, సురేష్ సత్యనారాయణ, మల్లేశం గోపి, శాంతన్ శ్రీధర్ పౌరహక్కుల సంఘం,వామపక్ష పార్టీలు,పి.డి.ఎస్.యూ ,పి వై ఎల్, ఐఎఫ్టియు, అఖిల భారత రైతు కూలీ సంఘం, బీడీ వర్కర్స్ యూనియన్, పివో డబ్ల్యూ నాయకులు కార్యకర్తలు నివాళులర్పించి కార్యక్రమంలో పాల్గొన్నారు.ద

## పార్టీ కార్యకర్తలే పార్టీకి పట్టుకొమ్మలు

(మొదటిపేజీ తరువాయి..)

పార్టీకి పట్టుకొమ్మలాంటి వారని వారు స్పష్టం చేశారు. అనంతరం పలువురు బీజేపీ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి వారు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో రుద్రూర్ మండల బీజేపీ పార్టీ అధ్యక్షులు హరికృష్ణ, బి. సుధాకర్ గౌడ్, ఏముల గజేందర్, ప్రశాంత్ గౌడ్, గణేష్, శంకర్ పటేల్, ప్రసాద్ పటేల్, వివిధ మండలాల అధ్యక్షులు, కార్యదర్శులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా గ్రీవెన్స్ కమిటీ ఏర్పాటు

కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు వివరించారు. రూ. పది లక్షల లోపు నగదు లేదా బంగారం, వెండి వస్తువులకు సంబంధించిన ఆధారాలను జిల్లా గ్రీవెన్స్ కమిటీ పరిశీలించి, అన్నీ సక్రమంగా ఉన్న వాటిని విడుదల చేస్తుందన్నారు. ఒకవేళ జప్తు చేయబడిన నగదు/బంగారం, వెండి ఇతర వస్తువుల విలువ రూ. 10,00,000/- (రూపాయలు పది లక్షలకు) మించి ఉంటే ఈ కమిటీ అట్టి వివరాలను పరిశీలన కోసం ఆదాయపు పన్ను విభాగం నోడల్ అధికారికి పంపుతుందని తెలిపారు. వారి పరిశీలన రిమార్కుల ప్రకారం తనిఖీల్లో రూ. పది లక్షలకు మించి పట్టుబడిన నగదు, బంగారు/వెండిని విడుదల చేయడం జరుగుతుందని అన్నారు. కాగా, జిల్లాలో నేటి వరకు మూడు కేసులు నమోదు చేయనైనదని తెలిపారు. ఇందులో ఒక కేసు రూ.50000/- ను తగిన ఆధారాలు చూపించినందున డీజీసీ కమిటీ ఆ మొత్తాన్ని విడుదల చేసిందన్నారు. ఎన్నికల నియమావళి అమలులో ఉన్నందున ఎవరు కూడా రూ. 50,000/- నగదు కంటే ఎక్కువ డబ్బులు కానీ బంగారం, వెండి వస్తువులతో ప్రయాణించకూడదని సూచించారు. ఒకవేళ తెలియక ప్రయాణించిన తనిఖీలలో మీ డబ్బులు కానీ బంగారం, వెండి వస్తువులు కానీ జప్తు చేయబడితే, ఆందోళన చెందకుండా సంబంధిత ద్రువపత్రాలతో జిల్లా గ్రీవెన్స్ కమిటీని (కలెక్టర్ కార్యాలయం) నందు నోడల్ అధికారి పల్లె పాపయ్య, డిప్యూటీ రిజిస్ట్రార్, కోఆపరేటివ్, నిజామాబాద్ (సెల్ నెం. 7997590472) ను సంప్రదించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సూచించారు.

# ప్రశాంతంగా ముగిసిన బార్ అసోసియేషన్ ఎన్నికలు





బోధన్ మార్చ్28(ప్రజా జ్యోతి )
బోధన్ బార్ అసోసియేషన్ ఎన్నికలు గురువారం ప్రశాంతంగా జరిగాయి. నూతన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి పదవులకు ఉదయం 10 గంటలకు పోలింగ్ ప్రారంభమవగా రెండు గంటల వరకు కొనసాగింది. 103 మంది సభ్యులకు గాను 98 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పదవిలో పోటీలో ఉన్న ఈ .పోశెట్టి కి 56 ఓట్లు పోలవగా వి ఆర్ దేశాయ్ కి 40 ఓట్లు వచ్చాయి. నోటాకు రెండు ఓట్లు పోలయ్యాయి. ప్రధాన కార్యదర్శి పోటీలో ఉన్న ఎస్ ఎస్ ఆర్ కోటేశ్వరరావుకు 55 ఓట్లు పోలవగా ఎస్.ఈశ్వర్ కు 42 ఓట్లు పోలయ్యాయి. నోటాకు ఒక ఓటు పోలైంది. బార్ అసోసియేషన్ ఎన్నికలలో గెలుపొందిన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శుల విజేతల పేర్లను ఎన్నికల ప్రధాన అధికారి సిహెచ్ హనుమంతరావు, ఎన్నికల సహాయ అధికారి రవీందర్ లు ప్రకటించారు.

# పోలింగ్ కేంద్రాలను సందర్శించిన బోధన్ ఆర్డీఓ అంబదాస్ రాజేశ్వర్



బోధన్ మార్చ్ 28(ప్రజా జ్యోతి )
త్వరలో జరగబోయే పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల నేపథ్యంలో ఎడపల్లి మండలంలోని పలు పోలింగ్ కేంద్రాలను గురువారం బోధన్ ఆర్డీవో సందర్శించారు ఈ సందర్భంగా తాగునీటి విద్యుత్ పలు అంశాల పట్ల బిఎల్వోలతో మాట్లాడారు దీంతోపాటు ఎన్నికల షెడ్యూలు విడుదలైన నేపథ్యంలో ఎం సి సి కోడ్ అమల్లో ఉంటుందని రాజకీయ పార్టీలు ప్రజలు అధికారులు ఎం సి సి కి అనుగుణంగా ఉండాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో ఎడపల్లి తాసిల్దార్ కే దాన్వాల్, అరేయ్ వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు .



# ఓటు హక్కు వినియెగించుకోవలని 5కె రాన్

బోధన్ మర్చ్28(ప్రజా జ్యోతి )
ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని కోరుతూ ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు బోధన్ పట్టణంలో గురువారం పైకే నిర్వహించారు. బోధన్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణ నుండి ప్రారంభమైన పైకేరన్ అంబేద్కర్ చౌరస్తా కొత్త బస్టాండ్ మీదుగా అంబేద్కర్ చౌరస్తా వరకు కొనసాగింది. అనంతరం అంబేద్కర్ చౌరస్తాలో ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా బోధన ఆర్డిఓ అంబాదాస్ రాజేశ్వర్, ఏసిపి శ్రీనివాస్ లు మాట్లాడుతూ రాజ్యాంగంలో మంచి సమాజం నిర్మాణం కోసం రాజ్యాంగం ఓటు హక్కు అనే ఆయుధాన్ని ప్రజలకు అందించిందని గుర్తు చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని సూచించారు. తమ విలువైన ఓటు హక్కును వినియోగించుకావాలని కోరారు. ఓటు



హక్కు పై ప్రజల్లో అవగాహన పెంపొందించడానికి ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు పైకేరన్ ర్యాలీ నిర్వహించామని వారు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటనారాయణ, తహసిల్దార్ కే గంగాధర్, సిఐలు వీరయ్యా, నరేష్ కుమార్, విద్యా వికాస్ జూనియర్ కళాశాల కరస్పాండెంట్ వై శ్రీనివాసరావు, అధికారులు, డ్వాక్రా మహిళలు విద్యార్థులు పాల్గొన్నారు.

# నూతన సొసైటీ భవన నిర్మాణానికి పాలకవర్గం తీర్మానం

రెంజల్ ప్రజా జ్యోతి మార్చ్ 28 :
దూపల్లి సొసైటీ నిధులతో నూతన భవన నిర్మాణానికి చేపట్టిందుకై భూమిని కొనుగోలు చేసినట్లు సింగల్ విండో చైర్మన్ శేషు గారి భూమారెడ్డి తెలిపారు. గురువారం రెంజల్ మండలంలోని దుపల్లి ప్రాథమిక సహకార సొసైటీ మహాజనసభను అధ్యక్షులు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సొసైటీ పరిధిలో దాదాపుగా 80 లక్షలకు పైగా నిధులు ఉన్నాయని వాటిలో 11 లక్షల రూపాయలతో గ్రామంలో నూతన సొసైటీ భవనం నిర్మాణం కొరకు భూమిని కొనుగోలు చేసినట్లు పాలకవర్గ సభ్యులతో తీర్మానం చేసి ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. సొసైటీలో ఉన్న ఆదాయంని, అభివృద్ధికి కృషి చేసినటువంటి సొసైటీ పరిధిలోని రైతులకు కృతజ్ఞతలను తెలిపారు. దూపల్లి సొసైటీ పరిధిలో ప్రభుత్వం అందజేస్తున్న సన్నబియ్యాన్ని కూడా విక్రయించడం జరుగుతుందన్నారు. అలాగే వరి ధాన్యాన్ని కొనుగోలు



ఏర్పాటు చేయటం జరుగుతుందని, రైతులు వరి ధాన్యాన్ని ప్రభుత్వము ఏర్పాటు చేసే కొనుగోలు కేంద్రాలను విక్రయించుకోవాలన్నారు. ఈ సమావేశంలో తాజా మాజీ సర్పంచ్ సాయా రెడ్డి, సొసైటీ కార్యదర్శి జీవన్ రెడ్డి, పాలకవర్గ సభ్యులు గంగాధర్, ప్రతాపరెడ్డి, రాజారెడ్డి, పల్లె సాయిలు, వరలక్ష్మి, గంగారం, రవికుమార్, సాయమ్మ, దేవిచంద్ రాజ్, రైతులు సంతోష్, సాయికుమార్, గంగన్న, జబ్బర్, లక్ష్మణ్, పోశెట్టి, సాయిలు, గంగాధర్, సిబ్బంది సాయన్న, ప్రతాపరెడ్డి, లక్ష్మణ్ తదితరులు ఉన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలి

రెంజల్ ప్రజా జ్యోతి మార్చ్ 28 :
వరి కోతలు ప్రారంభమై రోజులు నడుస్తున్నాయని, సొసైటీ పరిధిలో వెంటనే కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని రైతులు కోరినట్లు సింగల్ విండో చైర్మన్ మొహినొద్దిన్ అన్నారు. మండల కేంద్రంలోని ప్రాథమిక సహకార సొసైటీ కార్యాలయంలో మహజన సభను అధ్యక్షతన నిర్వహించారు. నీలా సొసైటీ మహజనసభను అధ్యక్షులు చైర్మన్ ఇమ్రాన్ బేగ్ అధ్యక్షతన సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ఏర్పాటు చేయాలని, రైతులు దళారులకు అమ్ముకోకుండా ఉండేందుకు చర్యలు చేపట్టాలన్నారు. సొసైటీ పరిధిలో ఉన్న వివరాల యొక్క లెక్కలను కార్యదర్శి రాము సభలో తెలిపారు. సొసైటీకి వరి ధాన్యం విక్రయించేందుకు రైతులు సహకారం అందిస్తే కొనుగోలను వేగవంతం



చేయవచ్చని వారన్నారు. ఈ కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు అగ్గు నారాయణ, గంగామణి, చంద్రకళ, సావిత్రి, సాయిలు, కార్యాలయ సిబ్బంది ఇంతియాజ్, సాయిబాబా, కిషోర్, శ్రీనివాస్, హరీష్, ఇస్మాయిల్, రైతులు గణేష్ ,నరసయ్య, రాజు, పోశెట్టి, భూమేష్, సాయి రెడ్డి, గంగామణి, లక్ష్మీ, వడ్డెన్న తదితరులు పాల్గొన్నారు.

## కుర్మే సంఘం అద్వర్యంలో ఘనంగా బిరప్ప విగ్రాహ విగ్రహ ప్రాణ ప్రతిష్ట

బోధన్ మర్చ్ 28(ప్రజా జ్యోతి )
బోధన్ మండలం అమ్దాపూర్ గ్రామం లో కుర్మే సంఘం ఆధ్వర్యంలో బీరప్ప నూతన ఆలయం నిర్మించి ఈ రోజు ఇట్టి ఆలయం లో బీరప్ప, కామరతి, అక్క మహంకాళి, విగ్రహల ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం ను వేద పండితులచె,, వేద మంత్రాల మధ్య శాస్త్రోక్తంగా ఘనంగా నిర్వహించారు.ఆలయ శిఖర ప్రతిష్టపన,దేవి దేవతల, విగ్రహ ప్రతిష్టపన,యజ్ఞ యాగదులు నిర్వహించి,పూర్ణహుతి కార్యక్రమం చేసి మహా అన్న దాన కార్యక్రమం ను నిర్వహించారు. ఇట్టి కార్యక్రమం లో గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు, కుర్మే యాదవ సంఘం సభ్యులు, గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు, మహిళలు పాల్గొన్నారు.



# వేసవిలో త్రాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలి



రెంజల్ ప్రజా జ్యోతి మార్చ్ 28 : గ్రామంలో వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకుని త్రాగునీటి సమస్య తలెత్తకుండా గ్రామస్థాయి అధికారులు చర్యలు చేపట్టాలని గ్రామ ప్రత్యేక అధికారి మండల వ్యవసాయ అధికారి లక్ష్మీకాంత్ రెడ్డి సూచించారు. గురువారం రెంజల్ మండలంలోని దూపల్లి గ్రామపంచాయతీ పరిధిలో గ్రామస్థాయి అధికారులతో సమీక్ష సమావేశాన్ని పంచాయతీ కార్యదర్శి సాయిలు అధ్యక్షతన నిర్వహించారు. వేసవికాలంలో ప్రతి కాలనీలో త్రాగునీటి సమస్య రాకుండా పైపులైన్ల లీకేజీలు ఉంటే మరమ్మత్తులు చేపట్టాలని, సింగల్ ఫేస్ మోటార్ వద్ద వృధాగా నీటిని పోకుండా చర్యలు చేపట్టాలన్నారు. శానిటేషన్, విద్యుత్ దీపాలు, ఇతర సౌకర్యాలను కూడా గ్రామంలో ఎప్పటికప్పుడు ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమావేశంలో గ్రామస్థాయి అధికారులు అంగన్వాడి కార్యకర్తలు, ఆశా వర్కర్లు, ఐకెపి సిబ్బంది, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల సంకల్పం గొప్పదైతే విజయం సులభమౌతుంది



సిరికొండ,మార్చ్ 28 (ప్రజా జ్యోతి) శ్రీనివాస్ విద్యార్థుల లక్ష్యం, సంకల్పం గొప్పదైతే విజయం సులభమౌతుందనడానికి చక్కని నిదర్శనం తమ పాఠశాల పూర్వ విద్యార్థిని మాలవత్ సుమలత (చింతల తాండ) అని, పాఠశాల స్థాయిలో డాక్టర్ కావాలనే దృఢ సంకల్పం, పట్టుదల తనను డాక్టర్ అయ్యేలా చేసిందని సత్యశోధక్ పాఠశాల ప్రిన్సిపాల్ ఆర్. నర్సయ్య అన్నారు. మారుమూల పల్లెలో జన్మించి గ్రామీణ ప్రాంతంలో విద్యాభ్యసించి ప్రతిష్ఠాత్మకమైన వైద్య విద్య(ఎంబీబీఎస్)లో ప్రథమ శ్రేణి ఉత్తీర్ణత సాధించిన మాలవత్ సుమలతను గురువారం పాఠశాలలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా నర్సయ్య మాట్లాడుతూ.... సమాజంలో వైద్య వృత్తి ఎంతో పవిత్రమైనది, అనారోగ్యము తో బాధపడుతున్న రోగులపట్ల అంకితభావం ,మానవీయత, సేవాదృక్పతంతో చికిత్స చేసే వైద్యులు చిరస్మరణీయులని, ప్రస్తుత పరిస్థితులలో వైద్యం చాలా విలువైనదని, నైపుణ్యంతో కూడిన వైద్య విద్యకు చాలా ప్రాముఖ్యత వున్నదని విద్యార్థులు వైద్య విద్యపై అవగాహన పెంపొందించుకోవాలన్నారు. విద్యార్థులు ఇలాంటి వారిని స్ఫూర్తిగా తీసుకొని అనుకున్న లక్ష్యం కొరకు నిరంతరం క్రమశిక్షణ,పట్టుదలతో కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని తండ్రి విట్టల్ మరియు పాఠశాల సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## కంటోన్మెంట్ ఎమ్మెల్యే టికెట్ డాక్టర్ పిడమర్తి రవికే కేటాయించాలి

(మొదటిపేజీ తరువాయి..)
మాదిగ ఈ రోజు ఢిల్లీ ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ కార్యాలయం ముందు ధర్నాలో పాల్గోని విజ్ఞప్తి చేయడం జరిగింది తెలంగాణ రాష్ట్ర సాధనలో విద్యార్థి ఉద్యమాన్ని ఉవ్వెత్తున నడిపి. రాష్ట్ర సాధనలో కీలకపాత్ర పోషించడంతో పాటు దళిత బహుజన గొంతుకైనా ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ డాక్టర్ పిడమర్తి రవి గారికి కంటోన్మెంట్ ఎమ్మెల్యే టికెట్ కేటాయించి గెలిపించుకునే బాధ్యత గౌరవ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీదే,ఇప్పటికే జనాభాలో మాదిగల కంటే తక్కువగా ఉన్న మాలలకు రెండు ఎంపీ సీట్లు కేటాయించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు, కంటోన్మెంట్ ఎమ్మెల్యే సీటు డాక్టర్ పిడమర్తి రవి గారికి కేటాయించి మాదిగలకు రాజకీయ న్యాయం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాము.